# -వయసు చేసిన పొరపాటు-

* రచన: శ్రీ విజయ భాస్కర్ *

నాపేరు వసంత. ప్రస్తుతం నేను హైదరాబాద్ లో ఉంటున్నాను. నేనిలా పతనం కావడానికి కారణం నా విచిత్రమయిన మనస్తత్వమే.

దాదాపు మూడు సంవత్సరాల క్రితం——

ఒకనాడు వాలు కుర్చీలో కూర్చుని కూని రాగాలు తీస్తున్నాను ఎందుకో...కొన్నాళ్ళుగా దూరంగా పారిపోయిన సంతోషం మళ్ళీ ఉద్భవించింది నాలో.

ఈ రోజు నాకు స్థిమితంగా కూర్చోవాలని లేదు. ఇల్లంతా తిరగాలని ఉంది. అందరితోనూ మాట్లాడాలని ఉంది. నాలో ఉత్సాహం ఉరకలు వేస్తుంది,

నిన్నటి వరకూ నాలో ఏర్పడ్డ, నిరాశ, బెంగ, భయమూ, దిగులూ ఇవాళ నాలో లేవు.

గోడ గడియారం పదకొండుగంటలు కొడుతోంది.

రాము వచ్చే టైం అయింది. అందుకే నాలో అంత ఆతురత, ఆనందం.

రాము నా చిననాటి స్నేహితుడు, వరసకు బావ,

ప్రతిరోజు గోడగడియారం 11 గంటలు కొడుతోంది. కాని దానికి ఈరోజే ప్రత్యేకత.

సరిగ్గా మరో పావుగంటలో కోనార్క్ ఎక్స్‌ప్రెస్ వస్తుంది. మరో అరగంలో రాము వస్తాడు. నన్ను కవ్విస్తాడు, నవ్విస్తాడు. నేను ఆక్షణం కోసమే ఎదురు చూస్తున్నాను.

నేను ఒంటరి పక్షిని కాను, నాకూ ఒక గుర్తింపు ఉంది. తోడు ఉంది. తనని ఆదరించి ప్రేమతో మాట్లాడే ఒక వ్యక్తి ఉన్నాడు. నాకెంతో ఆత్మీయుడు. నాతో తీయటి అనుభూతులను పంచుకునేవాడు కూడా.

అందుకే... ఈ ఆనందం. చెప్పలేనంత ఉత్సాహం, పట్టరానంత ఉద్వేగం.

ఈ విషయం త్వరగా చెపుదామంటె నా సహవాసి ఇంకా రాలేదు అనుకున్నాను స్వగతంగా.

నా సహవాసి పేరు 'టామి' (కుక్క).

"అత్తమ్మ!" అన్న కూతురు సుకన్య గొంతు.

"నా బొమ్మలు గానీ చూశావా?" అంది సుకన్య.

"లేదమ్మా!" అన్నాను.

చప్పున ఇంట్లోకి తుర్రున పారి పోయింది.

నేను ఎంతో బాధ పడ్డాను.

పదేళ్ళు నిండని పిల్ల...నేనంటే ప్రేమ లేదు, భయం లేదు: భక్తి లేదు, గౌరవమూ లేదు. కాని, అత్తమ్మా! అని మాత్రం పిలుస్తుంది. మరి వదిన బోనేశ్వరి ట్రైనింగ్ అది. ఆ రుసరుసలు విసవిసలు తల్లి దగ్గరే నేర్చుకుంది. పసి పిల్ల దానికేం తెలుస్తుంది. వదిన మనస్తత్వపు మసి మరకలు ఆ పిల్ల పసి మనసు మీద చెరి ముద్రలు వేశాయి.

అన్నయ్య మాత్రం? వాడూ అంతే. వాడూ తనతో సరిగా మనసు విప్పి మాట్లాడడు.

"ఏరా, అన్నయ్యా! సినిమాకా? అని అడి

గితే చాలు కిస్సుబుస్సు మంటాడు.

వదినకు, సుకన్యకూ ఎన్నో తెస్తాడు అన్నయ్య, నాకు మాత్రం ఏమీ లేదు.

ఇదంతా నాకు పెళ్ళికాగానే భర్త పోవడంతోనే మొదలైంది.

అంతకు ముందు నన్ను పువ్వుల్లో పెట్టి చూసుకునేవాడు మా అన్నయ్య, వదినె.

రాము ఒక్కడే తీయగా, ప్రేమగా మాట్లాడతాడు. నాకు ఒంటరితనం గుర్తుకు రాకుండా చేస్తాడు.

హైద్రాబాద్‌లో చదువుకుంటున్నాడు.

అప్పుడప్పుడూ వస్తాడు. తీయటి అనుభూతిని కలిగిస్తాడు.

అందుకే రాము వస్తున్నాడంటే నాలో ఆనందం ఉరకలు వేస్తుంది.

రాము రానే వచ్చాడు. ఆ రోజంతా తీయటి మాటలు చెపుతూ నా మనసుకు ఉల్లాసాన్ని కలిగించాడు.

వెళ్ళిపోయే ముందు. నీకు ఒంటరితనం భరించ రానిదిగా ఉంటే నా దగ్గరికి వచ్చేయి. మనసును పాడుచేసుకోకు. అని అడ్రస్ ఇచ్చాడు.

కొన్ని రోజుల తర్వాత ఇంట్లో అనాదరణ కారణంగా రాముదగ్గరికి పోవలసి వచ్చింది.

రాము నిజానికి మంచివాడే. కాని అతని స్నేహితుల ప్రభావం వల్ల నాలో కామ వాంఛ ఉద్భృతమవుతుండడం వలన, రాము, పతని నలుగురు స్నేహితులు అయిదుగురు మగాళ్ళకూ భార్యనయ్యాను. ఆ తర్వాత నేను ఎలా పతనమయ్యానో చెప్పనవసరం లేదనుకుంటాను.





Trade Mark Regd No. 306682

మా వద్ద...

"టర్కీస్ డాక్టర్"

- ఫైన్ జెట్టి.
- పోలింగ్ అయిలెట్.
- ఇంటర్‌లాక్.
- ఫేన్సీరకాలు.

రీసైజు, అన్ని విధములైన బనియన్లు, అన్ని రకాలలోనూ దొరకును.

★

ఆర్డర్లను వెంటనే గమనించి పంపబడును.

**Turkey Knittings**

D-94 (I), Lakshmi Nagar

TIRUPUR-638 602